జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 16 ఆగస్టు 2026 పేజీలు:20





## గుడిపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**దేవరకొండ, ఆగస్టు 15, ( ప్రజా జ్యోతి ) :**

గుడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం సమర్పించారు.

మిగతా 2 లో

# మురిసిన మువ్వన్నెల జెండా...

# వాడవాడనా రెపరెపలాడిన జాతీయ పతాకం



### - మహనీయుల త్యాగాలు గొప్పవి..

### వారి మార్గంలో పయనించాలి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఆగస్టు 15,(ప్రజాజ్యోతి ):**

80 వ, భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నియోజకవర్గం లోని పల్లె పల్లెనా, వాడవాడనా మువ్వన్నెల జాతీయ పతాకం రెప రెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు,కోర్టుల సముదాయం, పాఠశాలలు, పార్టీ ఆఫీసులు,ప్రైవేట్ సంస్థలు, ఆదర్శ పాఠశాలలు గురుకులాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జనగణమన, వందేమాతరం గీతాలాపన చేశారు.

మిగతా 2 లో



# విధుల పట్ల అంకితభావం..

## - మున్సిపల్ ఉద్యోగులకు సత్కారం



**హాలియా,ఆగస్టు15(ప్రజా జ్యోతి)**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హాలియా పురపాలికలో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను శనివారం నల్లగొండ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా సత్కరించారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం,పర్యావరణ పరిరక్షణ,ప్రజారోగ్యం,స్వచ్ఛత కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయడంలో విశేష సేవలందించిన పర్యావరణ ఇంజనీర్ పి.రవికుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.డి. ఖలీల్‌లను మున్సిపాలిటీ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారు.

మిగతా 2 లో



# పోలీస్ సేవా పథకం రావడం

# మరింత బాధ్యతను పెంచింది

### - సీఐ ఉపేందర్ రావు

**తుంగతుర్తి, ఆగస్టు 15,( ప్రజా జ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టాత్మకమైన పోలీస్ సేవా పథకం అవార్డు తనకు రావడం మరింత బాధ్యతను పెంచిందని తుంగతుర్తి సీఐ ఉపేందర్ రావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. శనివారం 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పేరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా పోలీస్ సేవ పథకాన్ని అందుకున్నారు.

మిగతా 2 లో

# మురిసిన మువ్వన్నెల జెండా... వాడవాడనా రెపరెపలాడిన జాతీయ పతాకం

మొదటిపేజీ తరువాయి

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో :-**

పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పలు కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఇన్చార్జి డిఎస్పి రవితో కలిసి మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన బాలుర గురుకులం లో పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ఎందరో మహనీయులు వివిధ మార్గాలలో భారతావనికి స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. ఆ మహనీయుల బాటలో దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో ఎస్.రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.




## విధుల పట్ల అంకితభావం.. మున్సిపల్ ఉద్యోగులకు సత్కారం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్గొండ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,నల్లగొండ జిల్లా పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి,నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రజా సంక్షేమం,పట్టణ పరిశుభ్రతే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను అధికారులు ప్రత్యేకంగా కొనియాడారు. ఉత్తమ పురస్కారాలు అందుకున్న రవికుమార్, ఎం.డి.ఖలీల్‌లను మున్సిపల్ అధికారులు, సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు ఆత్మీయంగా అభినందించారు.

## గుడిపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మొదటిపేజీ తరువాయి

ఈ వేడుకల్లో మండల రెవెన్యూ అధికారి  మధు హాసిని, మండల విద్యాధికారి సముద్రాల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను వారు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు గ్రామ ప్రతినిధులు గ్రామ కార్యదర్శి విజయ్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు.వివిధ శాఖల అధికారులు జడ్పీహెచ్ఎస్ మరియు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, పోస్టల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, ఎస్బీఐ బ్యాంక్ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు, విలేజ్ ఆఫీసర్లు.ఈ వేడుకల్లో స్థానిక పాఠశాలల విద్యార్థులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పోలీస్ సేవా పథకం రావడం మరింత బాధ్యతను పెంచింది:సీఐ ఉపేందర్ రావు

మొదటిపేజీ తరువాయి




ఈ సందర్భంగా సిఐ ఉపేందర్ రావు మాట్లాడుతూ..ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచేలా విధులు నిర్వహిస్తానన్నారు.అవార్డు తనకు మాత్రమే కాకుండా విధి నిర్వహణలో సహకరిస్తున్న పోలీస్ సిబ్బంది, ఉన్నతాధికారులు, ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని సీఐ ఉపేందర్ రావు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా భద్రత, నేరాల నియంత్రణ, బాధితులకు న్యాయం అందించడంలో ముందుండి పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ కి పోలీస్ అధికారులు, తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ పోలీస్ స్టేషన్ లా సిబ్బంది, అభినందనలు తెలిపారు.

# తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం

## - ఎమ్మెల్యే సామెల్



**- స్వాతంత్ర్య స్ఫూర్తితో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వం**

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ**



**తుంగతుర్తి, ఆగస్టు 15:**

తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం నియోజకవర్గం కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు సుమారు రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పథం లో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---



# నిబద్ధతకు దక్కిన ప్రతిష్ఠాత్మక పురస్కారం

**- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐజీపీ, ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మహేందర్**

**తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):**

80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ పథకాలలో భాగంగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు "సేవా పథకం" అవార్డుకు మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన గుండగాని మహేందర్(ఎజ 953) ఎంపికయ్యారు. మహేందర్ ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహించి బదిలీపై వచ్చి ముఖ్యమంత్రి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. మహేందర్ నిబద్ధతను గుర్తించిన ఉన్నత అధికారులు సేవా పథకానికి ఎంపిక చేశారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గజరావు భూపాల్, ఐపీఎస్, ఐజీపీ మరియు ఏ. రాజేష్, ఎస్పీ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన "సేవా పథకం" అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ... అవార్డు అందుకోవడం తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని తెలిపారు. తన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించిన ఐజీపీ కి, ఎస్పీ కి కృతజ్ఞతలు, తెలిపారు.



# దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ యూసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు

**దేవరకొండ, ఆగస్టు 15 , ( ప్రజా జ్యోతి ) :**



దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం స్థానికంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బండారు సుధాకర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బండారు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వతంత్రం అని కొనియాడారు. దేశం కోసం పోరాడిన వీరులందరికీ ఆయన జోహార్లు అర్పించారు. అనంతరం 'జై జవాన్ – జై కిసాన్' అంటూ చేసిన నినాదాలు మిన్నంటాయి. జెండా ఆవిష్కరణ అనంతరం సభ్యులందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకల సందర్భంగా అసోసియేషన్ సభ్యుల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుండగాని యాకస్వామి, ప్రధాన కార్యదర్శి చింతపల్లి శ్రీను, సహాయ కార్యదర్శులు జెట్టి శంకర్, వనం రమేష్, కోశాధికారి జెల్ల వెంకటేష్, సహాయక కోశాధికారులు గంజి సాయి, వెంకటేష్, సోషల్ మీడియా విభాగం సయ్యద్ పాషా పాల్గొన్నారు. అలాగే గౌరవ అధ్యక్షులు గులాం జాఫర్, గూడ రాజారావు, గౌరవ సభ్యులు ఎర్ర విజయ్, యాదవ వెంకటరామయ్య, ఆంజనేయులు, కామ్మంపాటి వెంకటేశ్వర్లు, గుండాల శ్రీకాంత్, చాట్ల అఖిల్, మాజీ అధ్యక్షులు షేక్ జావిద్ మరియు అసోసియేషన్ పెద్దలు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# మురిసిన మువ్వన్నెల పతాకం...

## - గ్రామ గ్రామాన ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):**



తుంగతుర్తి మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన జాతీయ జెండాలు రెపరెపలాడగా, విద్యార్థులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం నెలకొంది.తుంగతుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మందుల సామెల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి ఎండి.గౌస్ పాషా, తాహసిల్దార్ కార్యాలయం లో ఎమ్మార్వో దయానందం, పోలీస్ స్టేషన్ లో సీఐ ఉపేందర్ రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చలపతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో దేవప్రసాద్, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ శ్రీదేవి, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం యాదమ్మ, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ లింగయ్య, పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ లింగా నాయక్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ గిరిధర్ రెడ్డి,సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రంథాలయంలో చైర్మన్ గంగరాజు యాదవ్, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లాడి కేదారి తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, ప్రిన్సిపాల్ లు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, సర్పంచులు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ ఉపాధ్యాయులు ప్రసంగించారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. పలుచోట్ల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం 'జనగణమన' ఆలాపనతో కార్యక్రమాలు ముగిశాయి. గ్రామ గ్రామాన ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, ఉత్సాహంగా పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



# దేవరకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

## - మువ్వన్నెల జెండా ఆవిష్కరణ

**దేవరకొండ, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి ):**



దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కార్యాలయానికి భారీగా చేరుకుని వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి, సెల్యూట్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.మహనీయులకు నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ వంటి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రసంగం ఎందరో మహానుభావుల త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగ విలువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల ముగింపులో అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి: ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.ఎన్. మూర్తి

**నడిగూడెం, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**



మండల కేంద్రమైన నడిగూడెంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్.ఎన్. మూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ.. ఎంతోమంది మహానుభావుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి ఆశయాలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పత్రికా రంగం పోషించిన పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఫలాలను భావితరాలకు అందించడంతో పాటు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.నేటి సమాజంలో పత్రికా రంగానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ పత్రికా విలువలను మరింత పెంపొందించేలా పాత్రికేయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఎస్సై తేజస్విని, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కే. ఉపేందర్, గౌరవ సలహాదారులు మొలుగురి గోపి, ఉపాధ్యక్షులు తంగెళ్ల లింగయ్య, నోముల బుచ్చయ్య, కోశాధికారి షేక్ మహ్మద్ రఫీ, సహాయ కార్యదర్శి ఏనుగుల వంశీ, ప్రచార కార్యదర్శి నెమ్మది రమేష్, పాత్రికేయులు శ్రీను, రఫీ, లక్ష్మణ్, వెంకటచారి, నజీర్, జహీర్, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, మండల సీపీఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు గడ్డం మల్లేష్ యాదవ్, బాణాల నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు జలీల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఆవిష్కరించిన

## - ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి):**

దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారిక వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలు ఎనలేనివని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# భీరం నర్సిరెడ్డి మృతి అంబారిపేటకు తీరని లోటు

**శాలిగౌరారం ఆగస్టు 15 ప్రజా జ్యోతి**



శాలిగౌరారం మండలం అంబారిపేట గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భీరం నర్సిరెడ్డి అకాల మరణం గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పలువురు నాయకులు, గ్రామస్థులు అన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో అండగా నిలిచిన భీరం నర్సిరెడ్డి ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. గ్రామ ప్రజలపై ఆయన చూపిన ప్రేమ, చేసిన ప్రజా సేవలను ఎప్పటికీ మరువలేమని, ఆయన సేవలు అంబారిపేట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. భౌతికంగా ఆయన దూరమైనా ప్రజా సేవా స్ఫూర్తి, జ్ఞాపకాలు ఎల్లప్పుడూ తమకు మార్గదర్శకంగా ఉంటాయని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కేతేపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కేతపల్లి ఆగస్టు 15 ప్రజా జ్యోతి**



కేతేపల్లి: మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పిట్టల వెంకట్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జ్ పబ్బు వెంకటేశ్వర్లు హాజరై దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అయితగోని అనిత, సమ్మెట విజయలక్ష్మి, తాడోజు నరసింహచారి, చెరుకు రోశయ్య, గోపనబోయిన కృష్ణ, జటంగి రామచంద్రయ్య, ఇరగదిండ్ల పద్మ, తోవిటి అఖిల్, మున్న నగేష్, తిరుగుడు శైలజ, సమ్మెట నందివర్ధన్, లింగాల చిరంజీవి, లింగాల లక్ష్మయ్యతో పాటు పలువురు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దేవరకొండ, ఆగస్టు 15, ( ప్రజా జ్యోతి ) :**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఉదయం 8 గంటలకు అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి సభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా వందనం సమర్పించిన అనంతరం దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. యువత మహనీయుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. కేవలం హక్కులను అనుభవించడమే కాకుండా, దేశం పట్ల తమ బాధ్యతలను నెరవేర్చడమే నిజమైన స్వాతంత్రమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, వంగూరు వెంకటేశ్వర్లు, వల్లమళ్ల ఆంజనేయులు, సముద్రాల వెంకన్న, జగదీశ్వర్ ఆచారి, కరాటే మాస్టర్ గోపి, మాకం మహేష్, శ్రీనయ్య, నరేష్, బాలాజీ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, అశోక్ , సురేష్, రాము, పలువురు క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.



# దేవరకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## పలు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, ఆగస్టు 15 ,(ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, దేశభక్తి స్ఫూర్తితో జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని, పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# పండుగలా పంద్రాగస్టు...

## - ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## - వాడవాడలా రెపరెప్పలాడిన జాతీయ జెండాల ఆవిష్కరణ

**నిడమానూరు,ఆగస్టు 15(ప్రజాజ్యోతి) :**

పండుగలా పంద్రాగస్టు నిర్వహించారు.వాడవాడలా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని మండలాల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నిడమనూరు మున్సిపుల్ కోర్టు జడ్జి స్వప్న, తహశీల్దార్ కార్యాలయం వద్ద జంగాల కృష్ణయ్య , నిడమానూరు మార్కెట్ వద్దకు చెర్మన్ అంకతి సత్యం,ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇంచార్జ్ ఎంపిడిఓ ఇమామ్, పోలీస్ స్టేషన్లలో ఎస్సై విజయ్, నిడమనూరు సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ విరిగినేని అంజయ్య , వెనిగండ్ల పిఏసిఎస్ వద్ద కొప్పోలు వెంకటరామారావు, ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ అరవింద్, విద్యుత్ కార్యాలయం వద్ద ఇంచార్జ్ ఏఈ ,కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ గౌడ్,గ్రామ పంచాయతీల వద్ద సెక్రెటరీలు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి కేంద్రాల వద్ద టీచర్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతిపిత 'మహాత్మాగాంధీ. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహనీయుల త్యాగనిరతిని కొనియాడారు.అనంతరం వాడవాడలా జాతీయ పతాకాలను ఆవిష్కరించి పాఠశాలల విద్యార్థులు గ్రామవీధులలో తిరుగుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నినాదాలు చేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.స్వీట్లను పండ్లను పంపిణీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలపై ప్రజలకు వివరించారు.అనంతరం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం చేతుల మీదుగా హమాలి కార్మికులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు . ఈమేరకు పలువురిని సన్మానించారు.కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బుశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పరుశురాములు ,మన్నెం శంకర్ ,బెలిదె అశోక్ మెడె వెంకటేశ్వర్లు, డాక్టర్ రమ్య, సూపర్ వైజర్ స్టెలా, ఫార్మాస్యూటికల్ సుధాకర్, ల్యాబ్ టెక్నీషియన్ క్రిష్ణ, హెల్త్ అసిస్టెంట్ సోమయ్య, వెంకటరమణ, ఎంపిహెచ్ ఎస్,ఏఎన్ ఎం తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేద విద్యార్థులకు కెనరా బ్యాంకు ఆర్థిక సహాయం

**హుజూర్ నగర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని బూరుగడ్డ ప్రాథమికోన్నత పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ప్రతిభగల విద్యార్థులకు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు.పదవ తరగతి విద్యార్థికి రూ.5,000, తొమ్మిదో తరగతి విద్యార్థికి రూ.5,000, ఎనిమిదో తరగతి విద్యార్థికి రూ.5,000, ఏడో తరగతి విద్యార్థికి రూ.3,000, ఆరో తరగతి విద్యార్థికి రూ.3,000, ఐదో తరగతి విద్యార్థికి రూ.3,000 చొప్పున మొత్తం రూ.24,000 విలువైన చెక్కులను కెనరా బ్యాంకు మేనేజర్ గోనే సాయి కృష్ణ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు చేయూతనందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - జాతీయ జెండాకు ఘనంగా వందనం ఉత్సాహంగా

## పాల్గొన్న అధికారులు, సిబ్బంది

**నాగారం ఆగస్టు 15 ప్రజా జ్యోతి.**

నాగారం మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేవేంద్ర ప్రసాద్, పోలీస్ స్టేషన్లో సీఐ నాగేశ్వర్ రావు, ఎంపీడీవో అంజిరెడ్డి, ఏపీఎం వెంకట్ రెడ్డి, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ బాబురావు, ఇరిగేషన్ ఏఈఈ హారిక, మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాల నడుమ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.



# గుడిపల్లి తాసిల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దేవరకొండ,గుడిపల్లి, ఆగస్టు 15 ,(ప్రజా జ్యోతి) :**

గుడిపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తహశీల్దార్ మధు హాసిని, మండల విద్యాధికారి సముద్రాల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, మండల పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# గుడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి





దేవరకొండ,గుడిపల్లి, ఆగస్టు 15, ( ప్రజా జ్యోతి ) :

గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రాథమిక ఉన్నత పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు గుడిపల్లి గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, పాఠశాల ఆవరణలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు అలరించాయి. ఈ వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగింపులో విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు.

# నకిరేకల్ నియోజకవర్గంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నకిరేకల్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి


నకిరేకల్ నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎం.డి. మాజిద్తో పాటు చెనగాని నాగరాజు, రాజశేఖర్, పందిరి, నల్లగొండ మహేష్, ప్రమోద్, జావీద్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, నక్షత్, ప్రభుకుమార్, రామచంద్రయ్య, చేరుపల్లి సైదులు, నగేష్, రఘుపతి, గిరి, రాము, గూడపురి వెంకటేష్, వంటెపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ ఎస్బీఐ శాఖలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేవరకొండ, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి) :

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖలో వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్బీఐ అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం సిబ్బంది, స్థానిక వినియోగదారుల సమక్షంలో జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బ్యాంకు ప్రబంధకులు మాట్లాడుతూ దేశ సేవలో ఎస్బీఐ దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా నిలుస్తూ, స్వాతంత్ర్యా అనంతరం భారతదేశ ముఖచిత్రాన్ని మార్చడంలో ఎస్బీఐ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. కస్టమర్ల నమ్మకం దేవరకొండ ప్రాంత ప్రజలు బ్యాంకుపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మరింత మెరుగైన, సురక్షితమైన డిజిటల్ సేవలను అందిస్తామని హామీ ఇచ్చారు. సేవా కార్యక్రమాలు స్వాతంత్ర్య దినోత్సవ సంతోషాన్ని పంచుకుంటూ బ్యాంకు సిబ్బంది, వినియోగదారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది మరియు దేవరకొండ పట్టణ ప్రముఖులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కన్నీటి వేళ కదిలిన స్నేహబంధం.. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక అండ

- శ్రీనివాస్ కుటుంబానికి 1986-87 బ్యాచ్ మిత్రుల రూ.75 వేల ఆపన్నహస్తం

తుంగతుర్తి, ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన బొంకూరి శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆయన తో 1986-87 పదో తరగతి మిత్రులు మానవతా దృక్పథంతో స్పందించి, శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతుగా విరాళాలు సేకరించి మొత్తం రూ.75,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. తమకు తోచిన విధంగా రూ.1,000 నుంచి రూ.5,000 వరకు విరాళాలు అందించి ఈ మొత్తాన్ని సమకూర్చారు. మిత్రుడి కుటుంబం కష్టకాలంలో ఉన్న సమయంలో తోడుగా నిలిచి, తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. చిన్ననాటి నుంచి కలిసి చదువుకున్న మిత్రుడి కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచిన స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు. ఇంతటి గొప్ప మనసున్న స్నేహితులు కలిగి ఉండటం శ్రీనివాస్ అదృష్టమని ప్రజలు కొనియాడారు. దాతృత్వంతో స్పందించిన మిత్రబృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు చిత్తలూరి యాదగిరి, ఎర్ర హరికృష్ణ, కటకం వెంకన్న, చెవి వెంకటేశ్వర్లు, పప్పుల వెంకన్న, ఓరుగంటి సుభాష్, అపర్ణ, శ్రీదేవి తో పాటు కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా మంగ ప్రజా సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక పురస్కారం

- కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న తహసీల్దార్ మంగ.

నడిగూడెం, ఆగస్టు 15, ప్రజా జ్యోతి:

నడిగూడెం మండల తహసీల్దార్ మంగ జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మండలంలో రెవెన్యూ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, విధుల పట్ల అంకితభావంతో పనిచేసినందుకు మంగను జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న తహసీల్దార్ మంగను అధికారులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు అభినందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక కావడం నడిగూడెం మండలానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.



# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

## - వాడవాడనా త్రివర్ణ పతాకం రెపరెపలు



హాలియా,ఆగస్టు15(ప్రజా జ్యోతి)

హాలియా పట్టణ కేంద్రంలో శనివారం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో బి. రామచందర్ రావు,పోలీస్ స్టేషన్ లో సీఐ రాఘవరావు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.పట్టణ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతలను కాపాడుకుంటూ,స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పరిశుభ్రతలో అగ్రగామిగా నిలుపుతూ,గుడిసెలు లేని మున్సిపాలిటీగా మార్చేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,కుందూరు వెంకట్ రెడ్డి,కడమంచి ప్రమీల శ్రీను,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,బొగరాల యేసు రాజు,మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్,చేరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దేపావత్ ప్రసాద్ బాబు, యడవల్లి మేరీ రంజిత్,కో ఆప్షన్ సభ్యులు కొమ్మనబోయిన జయమ్మ,చెన్ను రాజేశ్వరి, వర్కాల శేఖర్ రెడ్డి,మహమ్మద్ రషీద్ మాజీ కౌన్సిలర్లు,ప్రభుత్వ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సేవా కార్యక్రమం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాజ్యోతి):

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మన అమ్మ హాస్పిటల్ అధినేత,ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా.సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో మోతే మండలం ఉర్లుగొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు రూ.25 వేల విలువైన స్కూల్ బ్యాగులు, పెన్నులు, కంబాక్సులను విద్యార్థులకు పంపిణీ చేశారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు వారి విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డా.సుధీర్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు అందించే ప్రతి చిన్న సహాయం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ బాల్టు శోభన్ బాబు, జి.ఆంజనేయులు,సర్పంచ్ మొక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# ఘనంగా గాంధీజీ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నాంపల్లి, ఆగస్టు,15(ప్రజాజ్యోతి ):



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లి మండల వ్యాప్తంగా శనివారం ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్, పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీ, హైస్కూల్, మోడల్ స్కూల్, గాంధీజీ హైస్కూల్, కేజీబీవీ, వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు చేశారు. అనంతరం గాంధీజీ హైస్కూల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో పండుగ వాతావరణం నెలకొంది. జాతీయ స్వాతంత్ర సమరయోధుల వేశాధారణాలతో అలరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడారు. ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తిని నింపే రోజన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేష్, రామేశ్వరి, ఉపాధ్యాయులు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగురవేసిన కౌన్సిలర్ సుమయ్య తబస్సుం

భువనగిరి ఆగస్ట్ 15 (ప్రజాజ్యోతి)

భువనగిరి,పట్టణం లోని 31వ వార్డు లో జాతీయ జెండా ఎగురవేసి, స్వతంత్ర ఉద్యమం లో పాల్గొన్న వారికి నివాళులు అర్పించిన వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం శఫీఖ్ అహ్మద్ఈ సందర్బంగా వారుమాట్లాడుతు ప్రముఖ ముస్లిం స్వాతంత్ర్య సమర యోధులు బహదూర్,షా జఫర్ చివరి,మొఘల్ చక్రవర్తి.1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ప్రతీకగా నిలిచారు.ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్: “సరిహద్దు గాంధీ“గా ప్రసిద్ధులు. తన,జీవితంలో 45 ఏళ్లు జైలులో గడిపారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్: ప్రముఖ జాతీయవాద నాయకుడు, కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ప్రసిద్ధ విద్యావేత్త. మౌలానా హస్రత్ మోహాని: “ఇంక్లాబ్ జిందాబాద్“ అనే ప్రసిద్ధ నినాదాన్ని సృష్టించిన స్వాతంత్ర్య సమరయోధుడు.అష్ఫాక్ ఉల్లా ఖాన్ అదే విధంగా మహాత్మాగాంధీ రవీంద్ర నాద్ ఠాగుర్ సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులు దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో కొట్లాడి తమ ప్రాణాలు సైతం అర్పించారని గుర్తు చేసారు. వారి బలిదానాల వల్లే దేశానికి స్వతంత్రం వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్ బానోత్ సంతోష్,గుగులోత్ వెంకన్న కాలి,బానోత్ జ్యోతి అనూష షక్కృ, శంకరయ్య సైదులు రాధ,దేవి తదితరులు పాల్గొన్నారు..



# సేవా దృక్పథంతో మాజీ సర్పంచ్ 50 వేల విరాళం



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ అందెల హరీష్ యాదవ్ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అవసరాల కోసం రూ.25,000, ఉన్నత పాఠశాల అవసరాల కోసం మరో రూ.25,000 కలిపి మొత్తం రూ.50,000ను విరాళంగా అందజేశారు.పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం అందించిన హరీష్ యాదవ్‌కు గ్రామ ప్రజల తరపున పలువురు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల అవసరాలకు అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# దాతృత్వంతో విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో విద్యార్థినీ విద్యార్థులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దిర్శనపు సందీప్,దిర్శనపు రమేష్ సోదరులు దుస్తులు పంపిణీ చేశారు.తమ తండ్రిగారైన దిర్శనపు నర్సయ్య జ్ఞాపకార్థం సుమారు రూ.20 వేల విలువైన టీషర్టు,ప్యాంట్లను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.దాతలు చేసిన సేవకు విద్యార్థినీ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచాల లలితా రామ్మూర్తి,ఉప సర్పంచ్ బుష్పాక శ్రీనివాస్,వేముల బిక్షం,కూరాకుల యుగేందర్,కొంగర సంజీవ,వేముల రమేష్,అజారుద్దీన్,చెరుకు అల్లయ్య,సిరికొండ రవి,బొల్లం వీరమల్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు దబ్బేటి యాదగిరి,భూపతి శ్రీనివాస్,కోన పుష్పలత తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేములకు పుష్పగుచ్ఛం అందజేత

**రామన్నపేట, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ గార్డెన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పూస బాల కిషన్ తదితరులు హాజరై పుష్పగుచ్ఛం అందజేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - సూర్య ప్రభ ఆగ్రో ఫార్మ్స్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నపాక శ్రీనివాస్

**రామన్నపేట, ఆగస్టు 15. (ప్రజా జ్యోతి)**



విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడంతోపాటు తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని సూర్యప్రభ ఆగ్రో ఫార్మ్స్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నపాక పద్మావతి శ్రీనివాస్ సూచించారు.శనివారం నాడు మండల కేంద్రంలోని ఇంద్ర పాలనగర గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నగదు ప్రోత్సాహకం అందజేశారు.గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేసి మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి 5000 రూపాయలు, రెండవ ర్యాంకు విద్యార్థికి 3000 రూపాయలు, తృతీయ ర్యాంకు సాధించిన విద్యార్థికి 2000 రూపాయలు నగదు సూర్యప్రభ ఆగ్రో ఫార్మ్స్ చైర్మన్ పద్మావతి శ్రీనివాస్ ప్రోత్సాహకం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.విద్యార్థులు అమూల్యమైన సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# తిరుమలగిరిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దేవరకొండ,పి ఏ పల్లి, ఆగస్టు 15 ,( ప్రజా జ్యోతి ) :**



పి.ఏ.పల్లి మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ వేదికగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కార్యాలయం వద్ద సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... మనకు లభించిన స్వాతంత్ర్యం వెనుక వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఉన్నాయి. వారి త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాదు.. వారు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య, విజ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలి అని పేర్కొన్నారు.వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు ,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. రామాంజనేయులు ,పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు , గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మండలమంతా మువ్వన్నెల జెండా రెపరెపలు

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**నడిగూడెం, ఆగస్టు 15 ,ప్రజాజ్యోతి:**

మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, దేశభక్తి ఉట్టిపడేలా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.దేశ సమగ్రత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తిని చాటుకున్నారు.మండల తహసీల్దార్ ఎల్. మంగ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంఈఓ వనం సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి మైసూర్, ఏపీఎం దుర్గాప్రసాద్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ కొల్లు రామారావు, విద్యుత్ శాఖ ఏఈ గణేష్ తదితరులు తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.అలాగే హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు శ్రీదేవి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ, గ్రంథాలయ అధికారి సర్వయ్య, సర్పంచ్ దున్న శ్రీనివాస్, పశువైద్యాధికారి అఖిల, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.రాజకీయ పార్టీల ఆధ్వర్యంలోనూ వేడుకలుమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, బీజేపీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు.గ్రామాల్లోనూ ఘనంగా వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచులు కంభంపాటి సరిత చైతన్య, వేల్పుల సోమయ్య, గోసుల రాజేష్, కేశకాని సరిత లక్ష్మణ్ గౌడ్, పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వరరావు, దాట్ల నాగేశ్వరరావు, భూత్కూరి వెంకటరెడ్డి, దొడ్డి నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, సరోజన తదితరులు గ్రామపంచాయతీల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిశ్వరి ఆధ్వర్యంలో విద్యా ర్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వ హించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. మండలవ్యాప్తంగా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడగా, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని చాటారు.

# త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

**గరిడేపల్లి,ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**



పీ.ఎం.శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ఆకట్టుకున్నారు.ముఖ్య అతిథి డాక్టర్ యర్రంశెట్టి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని, పుస్తక పఠనాన్ని అలవర్చుకో వాలని సూచించారు.ప్రతి విద్యార్థి సామాజిక సేవలో భాగస్వామి కావాలన్నారు. సమాజాన్ని దేవాలయంగా భావించి సేవా దృక్పథంతో మెల గాలని సూచించారు.విద్యా ర్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించా రు.ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రసన్న కుమారి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే మన స్వాతంత్ర్యమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చా రు.ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆచార్య ఘంటా సత్యనారాయ ణరెడ్డి బహుమతులు అందజేశా రు.చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు చురుగ్గా పాల్గొనాల ని సూచించారు.ఈ కార్యక్రమం లో విశిష్ట అతిథి జూలూరి చరిత్ ఉపసర్పంచ్ గులాం,ఉపాధ్యా యుని,ఉపాధ్యాయురాల్లు నాగరాజు,సతీష్ కుమార్, శైలజ, వెంకటేశ్వర్లు,వీరభద్రం,విష్ణు వర్ధన్,డాక్టర్ కందుల శివకృష్ణ, డాక్టర్ శ్రవణ్‌కుమార్,చిన్న బాలయ్య,దామ్లా,లక్య,అనిల్, శేఖర్,భూలక్ష్మి,నవాబ్,ప్రమీల, శ్రీను,రాజేష్,పార్వతి తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారిగ శాసన మండలి చైర్మన్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి

**భువనగిరి,ఆగస్ట్ 15**

సామాజిక తెలంగాణ ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్తూ రైతులకు సామాన్య,ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి సమస్య అయిన పరిష్కారం చేస్తూ అనతి, కాలం లోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తమ ఆర్డీఓ,సబ్ కలెక్టర్ గా మంచి పేరు సంపాదించుకొని, శనివారం భువనగిరి పట్టణం లోని జూనియర్ కళాశాల మైదానం లో జరిగిన స్వతంత్ర, దినోత్సవ ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు గుత్త సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా మరియు యాదాద్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అదే విధంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అధికారి ప్రశంస పత్రం మరియు అవార్డు అందుకున్న సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి ఈ సందర్భంగా శాసన మండలి చైర్మన్,మాట్లాడుతు యాదాద్రి జిల్లా లో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఎల్లప్పుడూ నిరుపేద ప్రజల కోసం ప్రధానంగా రైతుల కోసం సమపడుతూ వారి సమస్యలను తీరుస్తూ మంచి పరిపాలన అందిస్తున్న వ్యక్తి ఆర్డీఓ కృష్ణారెడ్డి అని అన్నారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా కృషి చేయాలని కోరారు..



# దేశ సమగ్రత, అభివృద్ధికి ప్రతి పౌరుడు కృషి చేయాలి

## - రామాపురంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నడిగూడెం, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.ఈ సందర్భంగా వీరబాబు యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు.కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శులు రౌత్ కళ్యాణ్, కేశగాని పాపయ్య, ఉపాధ్యక్షులు మూల బిక్షం రెడ్డి, సీనియర్ నాయకులు తాళ్లూరి రామకృష్ణ, మామిడి గురుస్వామి, కాసాని వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## - మంత్రి కోమటిరెడ్డి, ఎంపీ రఘువీర్ చేతుల మీదుగా కార్డుల పంపిణీ

### - బయోమెట్రిక్ తో పారదర్శక పంపిణీకి శ్రీకారం



**నిడమనూరు, ఆగస్టు 15(ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిడమనూరు మండలానికి చెందిన లబ్ధిదారురాలైన తోట బసవమ్మ మొదటి స్మార్ట్ రేషన్ కార్డును శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులు నిడమనూరు మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన తోట బసవమ్మ మొదటి స్మార్ట్ రేషన్ కార్డును మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిజిటల్ విధానం, బయోమెట్రిక్ ధ్రువీకరణతో రేషన్ పంపిణీలో పూర్తి పారదర్శకత వస్తుందని అన్నారు. స్మార్ట్ కార్డులు ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళు వంటి ఇతర సంక్షేమ పథకాలకు కూడా లింక్ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, పౌరసరఫరాల శాఖ అధికారులు,నల్గొండ డీలర్ల సంఘం అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు ఆధ్వర్యంలో వారితోపాటు నిడమనూరు మండలం అధ్యక్షుడు తోట నాగేశ్వరరావు, డీలర్లు సైదాచారి, శ్రీకాంత్, యాదయ్య ,డీలర్లు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరణ

**హాలియా,ఆగస్టు15(ప్రజా జ్యోతి)**

పట్టణ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులందరూ నూతన చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని హాలియా మున్సిపల్ కమిషనర్ కె.రవీందర్ రెడ్డి కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు,వార్డు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేయూత పింఛన్ల కోసం నూతన దరఖాస్తు ఫారాన్ని అందుబాటులోకి తెచ్చిందని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారైనా సరే,ఇప్పుడు మరలఈ కొత్త ఫారంలోనే దరఖాస్తు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వితంతువులు, వికలాంగులు,ఒంటరి మహిళలు,గీత కార్మికులు, చేనేత కార్మికులు,డయాలసిస్ పేషెంట్లు,ఫైలేరియా బాధితుల్లో అర్హులైన వారుఈ నెల 31వ తేదీ లోపు నూతన ధ్రువపత్రాలతో దరఖాస్తులు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన నిజమైన లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని వార్డు అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల జతపరిచే క్రమంలో గీత కార్మికులు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ జారీ చేసిన గుర్తింపు కార్డును,చేనేత కార్మికులు హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ శాఖ జారీ చేసిన గుర్తింపు కార్డును తప్పనిసరిగా జతపరిచేలా చూడాలని అధికారులకు సూచించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి రంగులు

### - పానుగోడులో జాతీయ స్ఫూర్తిని చాటుకున్న జోగు అరవింద్ రెడ్డి



**గరిడేపల్లి,ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

మండలం పొనుగోడు గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గ్రామ ఉపసర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగులు వేయించారు. 1979 జూన్ 8న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన ఈ విగ్రహానికి ప్రతి సంవత్సరం రంగులు వేయిస్తూ నేతాజీపై తనకున్న గౌరవాన్ని చాటుకుం టున్నారని తెలిపారు. జాతీయ నాయకుల విగ్రహాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

# దేశ సమగ్రతకు పునరంకితం కావాలి

### - కొయ్యలగూడెంలో మిన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

### - కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం రాఘవేంద్ర

**చౌటుప్పల్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

దేశ సమగ్రత, సార్వభౌమాధికార పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం రాఘవేంద్ర అన్నారు. కొయ్యలగూడెం గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం కాంగ్రెస్ శ్రేణులు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం గుర్రం రాఘవేంద్ర మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య సాధన కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల పోరాటాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు, దేశ ప్రగతికి యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..



# ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం

### - నడిగూడెం మండల ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి

**నడిగూడెం, ఆగస్టు 15, ప్రజాజ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు, వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని ఆయన సూచించారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.



# ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న శ్రీనివాస్ డిప్యూటీ జెడ్పి సీఈఓ శ్రీనివాస్

**భువనగిరి,ఆగస్ట్ 15ప్రజాజ్యోతి**

మొన్నటి వరకు భువనగిరి ఎంపీడీవో గా ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ జెడ్పి సీఈఓ గా మరియు వయో వృద్ధుల,వికలాంగుల శిశు సంక్షేమ శాఖ యాదాద్రి జిల్లా ఇంచార్జ్ అధికారిగా ఉన్న శ్రీనివాస్ నిరుపేద రైతులకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శనివారం భువనగిరి పట్టణం లోని జూనియర్ కళాశాల మైదానం లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసన మండలి చైర్మన్ యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అత్యుత్తమ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది..ఈ సందర్భంగా వారికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.





# నూతన గ్రామపంచాయతీ భవనానికి స్వాతంత్ర్యం

- రెండు నెలల వివాదానికి తెర.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రారంభోత్సవం
- న్యాయమే గెలిచింది.. హర్షం వ్యక్తం చేసిన పాలకవర్గం
- రాజ్యాంగంపై నమ్మకంతో పోరాటం చేశాం - సర్పంచ్ నర్సమ్మ శ్రీనివాసరావు

**చింతలపాలెం ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) :**



వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన గుడిమల్కాపురం నూతన గ్రామపంచాయతీ భవనం ఎట్టకేలకు ప్రారంభమైంది. రెండు నెలలుగా కొనసాగుతున్న వివాదానికి తెరపడటంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవానికి నోచుకుంది. గ్రామ సర్పంచ్ పోల్నేడి నర్సమ్మ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోల్నేడి నర్సమ్మ మాట్లాడుతూ గత రెండు నెలలుగా గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభం కావాలని అధికారులను పలుమార్లు కోరినప్పటికీ ఫలితం లేకపోవడంతో చివరకు కోర్టును ఆశ్రయించామని తెలిపారు. కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి తమ పరిపాలనా విధులకు అధికారులు సహకరించాలని సూచించిందన్నారు. రాజ్యాంగంపై నమ్మకంతో, ధర్మాన్ని నమ్మి పోరాటం చేశామని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధేయవాద పద్ధతిలో చట్టాన్ని గౌరవిస్తూ తాము పోరాటం చేశామని, చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున నూతన గ్రామపంచాయతీ ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడిశెట్టి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి అనిత కుమారి, పాలకవర్గ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని నూతన గ్రామపంచాయతీ ప్రారంభం, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఒకేరోజు జరగడంపై ఆనందం వ్యక్తం చేశారు.

# రక్తదానం.. మహాదానం



### - సమాజ సేవే నిజమైన దేశభక్తి
### - ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

**గరిడేపల్లి, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో, తలసేమియా సికిల్ సొసైటీ హైదరాబాద్ సహకారంతో అంబేద్కర్ చౌరస్తాలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 60 బ్యాగుల రక్తాన్ని సేకరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. “రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని,యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయం అని సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి” అని అన్నారు.గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి రక్తదాతలు,గ్రామ పెద్దలు, యువత పెద్దఎత్తున సహకరించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు ప్రతి రక్తదాతకు,గ్రామ పెద్దలకు,యువతకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్,మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి,హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట రెడ్డి,మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్,పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చండూరు లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో మొక్కలు నాటుతున్న డి ఎస్ ఆర్ ఫౌండేషన్



## - ముఖ్యఅతిథిగా: బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్లస్ కబ్ ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన వెంకన్న (పాటల)

చండూరు ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)

చండూరులోని శ్రీ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సుధాకర్ ఫౌండేషన్ (డీఎస్ఆర్) గ్రూప్స్ ఆధ్వర్యంలో కల్పతరువు అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా చండూరు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల 80 మొక్కలను నాటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీ ఆర్ ఎస్ చండూరు మండల పార్టీ బొమ్మరబోయిన వెంకన్న మొక్కలు నాటి, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను మర్చిపోకుండా వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో వాతావరణంలో అనేక మార్పులు వచ్చి వర్షాలు పడకుండా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి ఇబ్బందుల నుండి మన పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే అది కేవలం చెట్ల ద్వారానే సాధ్యమవుతుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఎస్ఆర్ కంపెనీ ప్రతినిధులు ఏఎస్ఎం జలంధర్, ఎస్ఓ అబ్బరబోయిన రవి, డీలర్లు సోమ శ్రీను, గంట శ్రీనివాస్, సంగేపు మల్లికార్జున్, పత్రికా విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ తహసీల్దార్‌కు ఉత్తమ పురస్కారం

## - ఎమ్మార్వో వీరాబాయికి ప్రశంసాపత్రం అందజేసిన మండలి చైర్మన్ గుత్తా

చౌటుప్పల్, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి )



రెవెన్యూ సేవల విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన చౌటుప్పల్ తహసీల్దార్ వీరాబాయి జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన వేడుకల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమెకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులకు వేగంగా చేరవేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే అధికారులకు ఎల్లప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. తహసీల్దార్ వీరాబాయి ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల మండల రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# దేవరకొండలో ఘనంగా ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రీడలు విజేతలకు బహుమతుల ప్రదానం

దేవరకొండ, ఆగస్టు 15, (ప్రజా జ్యోతి) :





దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు అంగరంగ వైభవంగా ముగిశాయి. అసోసియేషన్ సభ్యుల మధ్య క్రీడా స్ఫూర్తిని, ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ముఖ్యంగా ఉత్కంఠభరితంగా సాగిన క్రికెట్ పోటీలలో గెలుపు సాధించి, ప్రథమ స్థానంలో నిలిచిన క్రికెట్ క్రీడాకారులకు విజేత జట్టుకు మొదటి బహుమతి కింద ప్రైజ్ మనీని అందజేశారు. ఈ ముగింపు వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షుడు బండారు సుధాకర్ గౌడ్ ,మాజీ అధ్యక్షుడు, మరియు గౌరవ అధ్యక్షులు మరియు గౌరవ జనరల్ బాడీ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని, తమ చేతులమీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతిరోజూ విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులకు మానసిక ఉల్లాసాన్ని, పరస్పర సత్సంబంధాలను పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా ఈవెంట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన క్రికెట్ క్రీడాకారులను, అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అసోసియేషన్ సభ్యులందరినీ వారు ప్రత్యేకంగా అభినందించారు.

# నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ

## - ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ పేదలకు అండగా నిలిచి వాళ్ల కన్నీళ్లు తుడిచి వాళ్ల ముఖంలో సంతోషం చూసినప్పుడే స్వాతంత్ర ఫలితాలు అందరికీ అందినట్లు

## - కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చండూరు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)

80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ముఖ్య నాయకులు ఈ జెండా పండుగ కార్యక్రమానికి హాజరయ్యారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగిరేసి జనగణమన గీతాలపన చేశారు. ఎమ్మెల్యే తో పాటు ప్రతి ఒక్కరు జెండాకు సెల్యూట్ చేసి గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, స్వాతంత్ర సమరయోధుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ పేదలకు అండగా నిలిచి, కన్నీళ్లు తుడిచి వాళ్ళ ముఖంలో సంతోషం చూసినప్పుడే స్వాతంత్ర ఫలితాలు అందరికీ అందినట్లు అని అన్నారు..



# ఆహారం నుంచి మందుల వరకు కల్తీ మాయ

**నాంపల్లి, ఆగస్టు, 15(ప్రజా జ్యోతి ):**

ప్రజల ప్రాణాల కంటే అక్రమార్కులకు లాభాలే ముఖ్యమవుతున్నాయా అనే ప్రశ్న నేడు సమాజాన్ని వేధిస్తోంది. మనిష నిత్యజీవితంలో ఉపయోగించే ఆహార పదార్థాలు, పాలు, నూనెలు, మసాల దినుసులు, పండ్లు, కూరగాయలు, తీపి పదార్థాలు, ఔషధాలు తదితరాల్లో కల్తీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కొద్దిపాటి లాభం కోసం కొందరు వ్యాపారులు నాణ్యత ప్రమాణాలను పక్కనపెట్టి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి.

**ఆహారమే విషంగా మారితే..**

ప్రతిరోజూ మనం తీసుకునే ఆహారం ఆరోగ్యాన్ని కాపాడాల్సింది పోయి అనారోగ్యానికి కారణమైతే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. నాణ్యమైన పదార్థాల స్థానంలో చౌకైన ప్రత్యామ్నాయాలు ఉపయోగించడం, నాసిరకం ముడి పదార్థాలను కలపడం,రంగులురసాయనాలను అధికంగా వినియోగించడం వంటి చర్యలు వినియోగదారుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది.పాలు, నూనెలు, కారం, పసుపు, పప్పులు, తేనె, స్వీట్లు వంటి ఆహార పదార్థాల్లో కల్తీపై అప్పుడప్పుడు అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడిన కొద్దిమందిపై చర్యలు తీసుకోవడం కంటే, కల్తీకి మూలాలను గుర్తించి కఠినంగా నియంత్రించాల్సిన అవసరం ఉంది.

**పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం**

కల్తీ ఆహారం వల్ల కలిగే నష్టాలు ఒక్కరోజులో బయటపడకపోవచ్చు. నిరంతరం నాణ్యత లేని ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, బలహీన ఆరోగ్యంతో ఉన్నవారు ఆహార నాణ్యత విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.పిల్లల ఎదుగుదల దశలో సరైన పోషకాహారం ఎంతో అవసరం. అలాంటి సమయంలో నాణ్యత లేని పదార్థాలు వారి ఆహారంలో చేరితే దీర్ఘకాలిక ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. అందుకే పాఠశాలలు, హాస్టళ్ల, అంగన్‌వాడీలు, ఆసుపత్రులు వంటి ప్రాంతాల్లో సరఫరా చేసే ఆహార పదార్థాల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలి.

**పండ్లు,కూరగాయల్లోనూ జాగ్రత్త అవసరం**

పండ్లు, కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావించి ప్రజలు ఎక్కువగా వినియోగిస్తారు. అయితే వాటి సాగు, నిల్వ, రవాణా, విక్రయ ప్రక్రియల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించకపోతే వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉంది.పండ్లను త్వరగా పండించేందుకు అనుమానాస్పద రసాయనాలు ఉపయోగించడం, కూరగాయలను ఎక్కువ కాలం తాజాగా కనిపించేలా చేయడానికి అక్రమ పద్ధతులు అనుసరించడం వంటి ఆరోపణలు అప్పుడప్పుడు వెలుగులోకి వస్తుంటాయి. ఇలాంటి అంశాలపై సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలి.

**మందుల్లో కల్తీ మరింత ప్రమాదకరం**

ఆహార పదార్థాల్లో కల్తీ ఎంత ప్రమాదకరమో, ఔషధాల్లో నాణ్యత లోపం అంతకంటే తీవ్రమైన సమస్య. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి ప్రాణాలను కాపాడాల్సిన మందుల్లోనే నాణ్యత లోపాలు ఉంటే పరిస్థితి మరింత విషమంగా మారుతుంది.ఔషధాల తయారీ, నిల్వ, రవాణా, విక్రయ వ్యవస్థలపై కఠిన పర్యవేక్షణ అవసరం. నకిలీ లేదా నాణ్యత లేని మందులు మార్కెట్లోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి. అనుమానాస్పద మందులు కనిపిస్తే వాటి విక్రయాలను అడ్డుకోవడంతో పాటు సరఫరా వ్యవస్థను కూడా పరిశీలించాలి.

**పండుగల వేళ కల్తీకి అడ్డూ అదుపు లేకుండా..?**

పండుగలు, జాతరలు, ప్రత్యేక సందర్భాల్లో స్వీట్లు, బేకరీ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్, పానీయాలకు డిమాండ్ పెరుగుతుంది. ఇదే సమయంలో కొందరు అక్రమార్కులు అధిక లాభాల కోసం నాణ్యతను విస్మరించే అవకాశం ఉంటుంది.పండుగల ముందు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి ముడి పదార్థాల నుంచి తయారైన ఉత్పత్తుల వరకు తనిఖీలు చేయాలి. అనుమానాస్పదంగా ఉన్న పదార్థాల నమూనాలను ప్రయోగశాలలకు పంపించి ఫలితాల ఆధారంగా చర్యలు తీసుకోవాలి. కేవలం దాడులు నిర్వహించడం కాకుండా వాటి ఫలితాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయడం కూడా అవసరం.

**కల్తీ వెనుక లాభాల దాహం**

కల్తీకి ప్రధాన కారణాల్లో అధిక లాభాల కోసం నాణ్యతను పక్కన పెట్టే ధోరణి ఒకటి. అసలు ఉత్పత్తితో పోలిస్తే చౌకైన పదార్థాలను ఉపయోగించడం ద్వారా వ్యాపారులు తమ ఖర్చులను తగ్గించుకోవాలని ప్రయత్నిస్తారు. వినియోగదారులకు మాత్రం అదే ఉత్పత్తిని నాణ్యమైనదిగా విక్రయిస్తూ అధిక ధర వసూలు చేసే పరిస్థితులు ఏర్పడవచ్చు.
ఇది కేవలం వినియోగదారుడిని మోసం చేయడం మాత్రమే కాదు.. ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే చర్యగా పరిగణించాల్సిన అవసరం ఉంది.

**తనిఖీలు కాగితాలకే పరిమితం**

కల్తీని అరికట్టేందుకు చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికీ వాటి అమలు కీలకం. అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించడం, నమూనాలను సేకరించడం, ప్రయోగశాలల్లో పరీక్షించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం నిరంతర ప్రక్రియగా ఉండాలి.కల్తీ పదార్థాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు తయారు చేస్తున్నారు? ఎక్కడ నిల్వ చేస్తున్నారు? ఎవరికి సరఫరా చేస్తున్నారు? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరగాలి.

**ప్రజల పాత్ర కూడా కీలకమే**

కల్తీని అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు వినియోగదారుల పాత్ర కూడా ముఖ్యమైనది. ప్యాకేజ్డ్ ఉత్పత్తులను కొనుగోలు చేసేటప్పుడు తయారీ తేదీ, గడువు తేదీ, ప్యాకింగ్ వివరాలు, లేబుల్‌పై ఉన్న సమాచారం వంటి అంశాలను పరిశీలించాలి. ప్యాకెట్ దెబ్బతిన్నా, ఉత్పత్తి నాణ్యతపై అనుమానం ఉన్నా కొనుగోలు చేయకుండా ఉండటం మంచిది.అనుమానాస్పద ఆహార పదార్థాలు లేదా నకిలీ ఉత్పత్తులు కనిపిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి. ఒకరి నిర్లక్ష్యం మరొకరి ఆరోగ్యానికి ముప్పుగా మారకుండా ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలి.

**కల్తీ నియంత్రణకు సమగ్ర చర్యలు అవసరం**

కల్తీని అరికట్టాలంటే కేవలం దుకాణాల తనిఖీలతో సరిపోదు. తయారీ కేంద్రాలు, గోదాములు, రవాణా మార్గాలు, హోల్‌సేల్ మార్కెట్లు, రిటైల్ దుకాణాలు అన్నింటినీ పర్యవేక్షించాలి. ఆహార భద్రతా ప్రయోగశాలల సామర్థ్యాన్ని పెంచాలి. నమూనాల పరీక్షలను వేగవంతం చేయాలి.అలాగే నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా ఉండాలి. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే సంస్థలు, వ్యాపారులపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశాల్లో రాజీ ధోరణికి తావు ఉండకూడదు.

**ఆరోగ్యకరమైన సమాజం కోసం..**

ఆహారం మనిషికి జీవనాధారం. అదే ఆహారం కల్తీ కారణంగా ఆరోగ్యానికి హానికరంగా మారితే అది వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాజిక సమస్యగా చూడాలి. కల్తీ వ్యాపారం పెరిగితే ప్రజల ఆరోగ్యంపై భారం పెరగడమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది.ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడటం ప్రభుత్వ బాధ్యత. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడం, విక్రయించడం వ్యాపారుల బాధ్యత. వాటిని జాగ్రత్తగా కొనుగోలు చేయడం, అనుమానాస్పద విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వినియోగదారుల బాధ్యత.
లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే కల్తీ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి. తనిఖీలు, పరీక్షలు, కఠిన చర్యలు నిరంతరం కొనసాగాలి. అప్పుడే "కల్తీ రహిత సమాజం" అనే లక్ష్యం సాకారం అవుతుంది. ప్రజల ఆరోగ్యమే నిజమైన సంపద అనే విషయాన్ని పాలకులు, వ్యాపారులు, వినియోగదారులు గుర్తించినప్పుడే కల్తీకి అడ్డుకట్ట పడుతుంది.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శాలిగౌరారం, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, అభివృద్ధిపై పలువురు ప్రసంగించారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కే. మాధవరావు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పి. బాబు,అగ్రికల్చర్ మార్కెట్లో చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,ప్యాక్స్ కార్యాలయంలో చైర్మన్ తాళ్లూరి మురళి , ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం రమాదేవి, సెర్ప్ కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మోదుగు అండాలు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల అధికారులు మాట్లాడుతూ..స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# మండల అధికారులకు ప్రశంసా పత్రాలు

## - స్వాతంత్ర్య సమరయోధుడు బండ పుల్లారెడ్డికి మంత్రి ఉత్తమ్ ఘన సన్మానం

**గరిడేపల్లి,ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):**





స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గరిడేపల్లి మండలానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ సర్పంచ్ బండ పుల్లారెడ్డిని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం ఘనంగా సన్మానించారు.స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ మంత్రి ఉత్తమ్ సత్కరించడం విశేషం.అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రజలకు విశేష సేవలు అందించిన గరిడేపల్లి మండలానికి చెందిన పలువురు అధికారులు,సిబ్బందిని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, ఎస్పీ నరసింహ ప్రశంసా పత్రాల తో అభినందించారు.ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఏపీఎం అజయ్,కోర్టు కానిస్టే బుల్ బొడ్డు సైదులు,కాల్వపల్లికి చెందిన అంగన్వాడీ టీచర్ ఇందిర,పంచాయతీరాజ్ శాఖకు చెందిన సాధు వెంకటేశ్వర్లు,108 అంబులెన్స్ పైలట్ శ్రీనివాస్ ఉన్నారు.విధి నిర్వహణలో చూపిన ప్రతిభ,అంకితభావం, ప్రజలకు అందించిన సేవలను గుర్తించి అధికారులు వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుడి సన్మానం,ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసలు అందించ డం ద్వారా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సేవా స్ఫూర్తికి ప్రాధాన్యం లభించింది.

# ' పల్లీపట్టి '... చిన్నారుల చేతుల్లో పెట్టి...!

## - స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ వెరైటీ ప్రోగ్రాం

## - నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పల్లిపట్టి ల పంపిణీ


**మిర్యాలగూడ, ఆగస్టు 15,(ప్రజాజ్యోతి):**



సామాజిక సేవా కార్యక్రమాలతో... వినూత్న కార్యక్రమాలతో ముందుండే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మరో వెరైటీ కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు రెగ్యులర్గా పంచాయతీ చాక్లెట్లు, బిస్కెట్ లు కాకుండా తన సొంత ఖర్చు వెచ్చించి ఆరోగ్యదాయకంగా ఉండే శనగలు, బెల్లంతో చేసిన పల్లిపట్టి లను విద్యార్థులకు అందజేశారు. ప్రత్యేకంగా వేలాదిగా తయారు చేయించిన పల్లి పట్టీలను అన్ని పాఠశాలలకు రవాణా చేసి విద్యార్థులకు అందజేశారు. వేసవికాలం వచ్చిందంటే చాలు పెరుగు అన్నం తో పాటు, మజ్జిగ పంపిణీ చేసి ప్రజల ఆకలి దప్పులను తీర్చడంలో ముందుండే ఎమ్మెల్యే వేల సంఖ్యలో ఉచితంగా నోటు పుస్తకాలను పేద విద్యార్థులకు పంపిణీ చేసి ఉన్నారు. ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేసిన ఘనత కూడా ఆయనదే. వినూత్న కార్యక్రమాలతో విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పల్లిపట్టి లను పంపిణీ చేయడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా గాంధీజీ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నాంపల్లి, ఆగస్టు,15(ప్రజాజ్యోతి):**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లి మండల వ్యాప్తంగా శనివారం ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్, పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీ, హైస్కూల్, మోడల్ స్కూల్, గాంధీజీ హైస్కూల్, కేజీబీవీ, వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి, జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి నినాదాలు చేశారు. అనంతరం గాంధీజీ హైస్కూల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో పండుగ వాతావరణం నెలకొంది. జాతీయ స్వాతంత్ర సమరయోధుల వేశాధారణాలతో అలరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడారు. ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తిని నింపే రోజన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామాల వెంకటేష్, రామేశ్వరి, ఉపాధ్యాయులు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలతోనే 'వికసిత్ భారత్ 2047'

## - విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉద్యోగాలకే పరిమితం చేయకుండా సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులు దృష్టి సారించాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు అన్నారు. మండలంలోని దేశ్‌ముఖి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన విద్యార్థులు డిజైన్, డీబగ్, డిస్ప్లేయ్ అనే 3డీ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.హక్కులతో పాటు పౌర బాధ్యతలను గుర్తించి బాధ్యతాయుత పౌరులుగా ఎదిగినప్పుడే స్వాతంత్ర్యానికి సార్థకత లభిస్తుందని యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య అన్నారు. అనంతరం నిర్వహించిన తిరంగా ర్యాలీ, ఎన్‌సీసీ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.



# కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 15,(ప్రజాజ్యోతి):**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండమల్లేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో గౌరవనీయులైన తహసీల్దార్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# మహిళా సాధికారతకు 'నీలగిరి మహిళా శక్తి' పెట్రోల్ పంప్..

## - మహిళలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి..
## - మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి..
## - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ఆగస్టు 15,(ప్రజా జ్యోతి ):**

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా వ్యాపార, పారిశ్రామిక రంగాల్లోనూ తమ ప్రతిభను చాటాలని ఆయన పిలుపునిచ్చారు.నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్డులో నీలగిరి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'నీలగిరి మహిళా శక్తి' పెట్రోల్ పంపును మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలకు ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ నిర్వహణ చేపట్టడం అభినందనీయమని, ఇది మహిళా సాధికారతకు చక్కటి నిదర్శనమని పేర్కొన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగితే మరిన్ని విజయాలు సాధించవచ్చని అన్నారు.మహిళా సంఘాలు తమ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్వయం ఉపాధి కార్యక్రమాలను విస్తృతం చేయాలని మంత్రి సూచించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు, సమాజం కూడా మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. నూతన వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు తమకు తాముగా ఉపాధి కల్పించుకోవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మహిళా శక్తిని ప్రోత్సహించే కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని మంత్రి కోరారు. మహిళలు నిర్వహిస్తున్న ఈ పెట్రోల్ పంప్ విజయవంతంగా కొనసాగి, మరెన్నో మహిళలకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, పీడీ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు, శ్రీనివాస్ రాములు,సునీత,ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి

### - చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
### - చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్

**చౌటుప్పల్ , ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా, జవాబు దారీతనంతో వ్యవహరించాలని చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ స్పష్టం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సిబ్బందికి శు భాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కొనియాడారు. అమరవీరుల త్యాగస్ఫూర్తితో బాధితులకు సత్వర న్యాయం అందించే దిశగా సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తూ, ప్రజల నమ్మకాన్ని చూరగొనేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మరియు హోంగార్డులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యాలయంలో స్టోర్ రూమ్ ప్రారంభం

### - దాతల సహకారంతో అభివృద్ధి పనులు

**గరిడేపల్లి,ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కల్మలచెరువు గ్రామపంచాయతీ అభివృద్ధికి దాతలు అందించిన సహకారం అభినందనీయ మని గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను అన్నారు.గ్రామపంచాయతీ ఆవరణలో దాతల సహకారంతో నిర్మించిన స్టోర్ రూమ్,మరుగుదొడ్లను శనివారం ఆయన ప్రారంభించారు.బీఆర్ఎస్ పార్టీ కల్మలచెరువు గ్రామ శాఖ అధ్యక్షుడు ఏల్గూరి సత్యనారాయణరెడ్డి, నారాయణమ్మ దంపతులు రూ.4 లక్షల వ్యయంతో స్టోర్ రూమ్‌ను నిర్మించారు. స్వర్గీయ ఆరె అప్పిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన ధర్మపత్ని లక్ష్మమ్మ,కుమారుడు, 9వ వార్డు సభ్యుడు ఆరె వెంకటరెడ్డి సుమారు రూ.2 లక్షల వ్యయంతో మరుగుదొడ్లను నిర్మించారు.పంచాయతీ అభివృద్ధికి చేయూతనిచ్చిన దాతలను సర్పంచ్ బచ్చలకూరి శ్రీను పూలమాల లు,శాలువాలతో ఘనంగా సత్కరించా రు.గ్రామ అవసరాల కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమ ని,వారి సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి,మాజీ సర్పంచ్ కుక్కునూరి అంజయ్య,మాజీ ఉపసర్పంచ్‌లు,మాజీ వార్డు సభ్యులు, మాజీ కోఆప్షన్ సభ్యులు,మాజీ సింగిల్ విండో సభ్యులు,గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా పంద్రాగస్టు వేడుకలు

**చింతపల్లి ఆగస్టు 15(ప్రజాజ్యోతి)**

మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.ప్రతి పల్లెలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ప్రత్యేక థీమ్లతో నిర్వహించి జాతీయ జెండా ఎగురవేశారు.ప్రతి గ్రామ పంచాయతీ ముందు కార్యదర్శుల ఆధ్వర్యంలో జెండా ఎగర వేయడంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది.మండల కేంద్రంలో పలు పాఠశాలల నుండి విద్యార్థులు బారి ర్యాలీతో భారత్ మాతకి జై అంటు దేశభక్తిని చాటుకున్నారు.మాతృ శ్రీ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు.పలువురు అధికారులు,నాయకులు మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణత్యాగమే స్వాతంత్ర్యానికి మూలాధార మన్నారు.సమానత్వంతో కూడిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి,ఎంపీడీఓ సుజాత,ఏపిఎం నర్సింహ,ఎస్సై రామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు





# రాజ్యాంగ విలువలతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి..

## - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో.. సీనియర్ సివిల్ జడ్జి పురుషోత్తం రావు.

నల్గొండ ఆగస్టు 15,(ప్రజా జ్యోతి ):



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) నల్గొండ ఆధ్వర్యంలో చందూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలుర) ప్రతిభా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పురుషోత్తం రావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను గౌరవించి, చట్టాలను పాటించే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ భీమార్జున్ రెడ్డి విద్యార్థులకు న్యాయ హక్కులు, బాధ్యతలు, ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించారు.వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ప్రిన్సిపాల్ స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పారా లీగల్ వాలంటీర్లు భీమనపల్లి శ్రీకాంత్, మహమ్మద్ వహీద్, సేవాభారతి సభ్యులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీకి జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారాలు

పెన్‌పహాడ్, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):

వైద్య సేవల్లో చూపిన విశేష ప్రతిభకు గాను పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) జిల్లా స్థాయిలో ఘనత సాధించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన అధికారిక వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పెన్‌పహాడ్ పీహెచ్‌సీకి చెందిన ముగ్గురు సిబ్బంది ఉత్తమ అవార్డులను అందుకున్నారు.ఈ అవార్డులలో ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ రాజేష్, ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్‌గా సుజాత, అలాగే ఉత్తమ ఆశా కార్యకర్తగా సుమలత పురస్కారాలు సాధించారు. గర్భిణులకు మెరుగైన ప్రసూతి సేవలు అందించడం, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, క్షేత్రస్థాయిలో ప్రజారోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేసినందుకు గాను వీరిని ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలకు ఎంపిక చేశారు. ఒకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ముగ్గురు సిబ్బందికి ఒకేసారి జిల్లా స్థాయి పురస్కారాలు లభించడం పెన్‌పహాడ్ పీహెచ్‌సీతో పాటు మండల ప్రజలకు ఎంతో గర్వకారణమని వైద్య సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డులు తమలో మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని నింపాయని, భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇవి ప్రేరణగా నిలుస్తాయని అవార్డు గ్రహీతలు పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు సాధించిన డాక్టర్ రాజేష్, సుజాత, సుమలతలను పీహెచ్‌సీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# మౌనికా న్యూ మాంటెస్సోరి స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పాలకవీడు, ఆగష్టు 15(ప్రజా జ్యోతి ):

పాలకవీడు మండల కేంద్రంలో ఉన్నటువంటి మౌనికా న్యూ మాంటెస్సోరి స్కూల్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఎంతో ఘనంగా, వైభవంగా జరిగాయి. పాఠశాల ఆవరణ అంతా దేశభక్తి వాతావరణంతో అలరారింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ప్రిన్సిపాల్ ఆదిమల్ల గోపి జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. అనంతరం విద్యార్థులు ఆలపించిన జాతీయ గీతం అందరిలో దేశభక్తి భావనను పెంపొందించింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆదిమల్ల గోపి మాట్లాడుతూ "స్వాతంత్ర్యం అనేది కేవలం ఒక రోజు జరుపుకునే పండుగ కాదు, అది మన హక్కులు మరియు బాధ్యతలను గుర్తుచేసే పవిత్రమైన రోజు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే మనకు ఈ స్వేచ్ఛ లభించింది. నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, దేశభక్తి, ఉన్నతమైన ఆశయాలతో చదువుకుని సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా ఎదగాలి" అని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలు, నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యా, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,శ్రీలత, మమత, సౌజన్య, పద్మ, మనీషా, మణి, జానకి, విజయలక్ష్మి సిబ్బంది శ్రీను, నాగరాజు, షబమ్మ , విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు. చివరగా విద్యార్థులకు తీపి పదార్థాలు పంపిణీ చేశారు.



# స్వాతంత్ర్య స్ఫూర్తి వెల్లివిరిసింది

గరిడేపల్లి,ఆగస్టు 15,(ప్రజా జ్యోతి):



గరిడేపల్లి మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించా రు.మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. తహాసీల్దార్ కార్యాలయంలో తహాసీల్దార్ స్రవంతి,ఎంపీడీవో కార్యా లయం లో ప్రత్యేక అధికారి డీఎల్‌పీవో పార్థ సారథి,పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్,వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండ ల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్,సంఘబంధం కార్యాల యంలో ఏపీఎం అజయ్ జాతీయ జెండాను ఎగురవేశారు ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి జెండావిష్కరణ చేశారు.మండలం లోని వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు,ప్రజాప్రతినిధు లు,రాజకీయ పార్టీల నాయకు లు,సిబ్బంది,విద్యార్థులు,ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాకుగౌరవం సమర్పించారు.పలు ప్రాంతాల్లో దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

# పెద్దమ్మతల్లి సేవకు నూతన కమిటీ సిద్ధం

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని మహాజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నూతన కమిటీని సీత శ్రీరాములు, అంకం మురళి, కాలనీ అధ్యక్షులు గంజి చంద్రయ్య ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ అధ్యక్షుడిగా యంబ యాదగిరి, ఉపాధ్యక్షుడిగా కసా నాగులు, ప్రధాన కార్యదర్శిగా కలకుంట్ల రమేష్, సహాయ కార్యదర్శిగా పోచం అంబదాసు, కోశాధికారిగా బోగ గణేష్ ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా గణేష్, నాగరాజు, వీర నారాయణ, పోచం నర్సింహా, నిల శ్రీనివాస్ రావు, మధినాల వరమ్మ, గుడిమెట్ల మహాలక్ష్మి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహాజన సంఘం సభ్యులు, కాలనీ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ రక్షణ, ఐక్యతలో పౌరుల పాత్ర ముఖ్యం

- సీతారామాంజనేయ స్వామి సన్నిధిలో మువ్వన్నెల పతాకావిష్కరణ
- చైర్మన్ మాచర్ల సంతోష్ కుమార్

**చౌటుప్పల్, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**

దేశ సమగ్రత, ఐక్యతను కాపాడటంలో ప్రతి పౌరుడూ తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని కోయ్యలగూడెం సీతారామ చంద్రస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ మాచర్ల సంతోష్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని మువ్వన్నెల జెండాలతో అందంగా అలంకరించారు. అనంతరం ఆలయ చైర్మన్ మాచర్ల సంతోష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కొనియాడారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులు, గ్రామస్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి

**పాలకవీడు, ఆగష్టు 15(ప్రజా జ్యోతి ):**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు తేదీ 17.08.2026 నుండి ప్రతి సోమవారం మండల స్థాయిలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం, పాలకీడు నందు ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎం పి డి ఓ లక్ష్మి తెలిపారు. మండలం లోని ప్రజలందరూ ప్రజావాణి ద్వారా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ యొక్క సమస్యలకు పరిష్కారించు కోగలరని తెలియజేయడమైనది. ఇట్టి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయిలో ఉన్న అందరు అధికారులు హాజరై, వారి వారి శాఖలకు సంబంధించిన సమస్యలను పరిష్క రించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేసినారు.



# మంత్రి ఉత్తమ్ కు తలపాగా అందించిన మోతిలాల్

**పాలకవీడు, ఆగష్టు 15(ప్రజా జ్యోతి ):**



రాష్ట్ర భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోతు మోతిలాల్ నాయక్ తలపాగా అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం సూర్యాపేట జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణకు విచ్చేసిన మంత్రి ఉత్తమ్ కు తెలంగాణ గిరిజనుల సాంప్రదాయక తలపాగాను ధరించాలని మోతీలాల్ కోరగా ఆహ్వానించి తలపాగా స్వీకరించి తలపై అలంకరించుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నరసింహ లు పుష్పగుచ్చం అందజేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం పలికారు.

# ఆర్టిస్టుల ఐక్యతతో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆర్టిస్ట్ అసోసియేషన్
- జిల్లా అధ్యక్షులు గుడుగుండ్ల గోవర్ధన్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట పట్టణంలో ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గోవర్ధన్ ఆర్ట్స్ షాప్ ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుడుగుండ్ల గోవర్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుడుగుండ్ల గోవర్ధన్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే 1947లో దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎప్పటికీ స్మరించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం కల్పించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరిస్తూ దేశ ఐక్యతను కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఖదీర్, మన్సూర్, వాసు, రాజు, శ్రీను, పవన్, భవాని, మనో, లతీఫ్, ప్రసన్న, సురేష్, జయకృష్ణ, కీర్తి, శేఖర్, ప్రసాద్, నర్సింహ, తరుణ్, హనీష్, రవి, ఉప్పి తదితరులతో పాటు వివిధ షాపుల యజమానులు, ఆర్టిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఉత్తమ ఉద్యోగిగా కత్తుల నాగేందర్

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి పురస్కారం

**హుజూర్‌నగర్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పరిపాలనా రంగంలో విశేష సేవలందించిన హుజూర్‌నగర్ నాయబ్ తహసీల్దార్ కత్తుల నాగేందర్‌కు ఉత్తమ ఉద్యోగి పురస్కారం లభించింది. విధుల పట్ల అంకితభావం, పారదర్శకత, బాధ్యతాయుతమైన పనితీరును కనబరిచినందుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నాగేందర్ చూపిన చొరవను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నాగేందర్ మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మరింత అంకితభావంతో సేవలందిస్తానని పేర్కొన్నారు.



# ఉత్తమ లెక్చరర్ అవార్డు అందుకున్న నర్సింగరావు

**నార్కట్‌పల్లి,ఆగస్టు15 (ప్రజా జ్యోతి) :**

మండలంలో ఎస్సీ బాలుర గురుకుల కళాశాల,పాఠశాల చెరువుగట్టు ప్రిన్సిపాల్ ఈ నర్సింగరావుకు ఉత్తమ జిల్లా లెక్చరర్ అవార్డు లభించింది. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్  చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నర్సింగరావు మాట్లాడుతూ అవార్డు రావడంతో తనపై మరింత ఉద్యోగ బాధ్యత పెరిగిందన్నారు. ఇకపై కూడా అంకితభావంతో నిర్వహిస్తానని తెలిపారు ఉత్తమ జిల్లా స్థాయి లెక్చర్ అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు అవార్డు లభించడం పై పేరెంట్స్ కమిటీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ రోడ్డ నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ శశిధర్ టీచర్లు అభినందనలు తెలిపారు.

## స్వాతంత్ర్యం రోజే సీపీఎం నేతల అరెస్టులా ఎందుకు

## ఈ ప్రభుత్వానికి,పోలీసులకు సిపిఎం నేతలు అంటే ఇంత భయం

**నార్కట్ పల్లి, ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి ):**



80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నార్కట్ పల్లి సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆఫీస్ ముందు మండల కార్యదర్శి చింతపల్లి బయన్న జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయిన పాలకులు మారుతున్నారు తప్ప ప్రజలు మారట్లేదు స్వతంత్ర ఉద్యమంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు అర్హులైన పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్, ఇవ్వాలని  ప్రభుత్వాలను ప్రశ్నిస్తే స్వతంత్రం రోజు అని కూడా చూడకుండా నల్లగొండలో సిపిఐ(ఎం) కార్యాలయం లోకి చొరబడి  నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం ఇదేనా స్వతంత్రం అంటే అని అన్నారు. సీపీఎం కార్యాలయంలోనే పోలీసులు అరెస్టు చేయడంపై ఆ పార్టీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. పేదలకు ఇళ్లు ఇవ్వాలని కోరటం నేరమా? అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది అమరవీరులు త్యాగాలు చేసిన రోజునే ప్రజల గొంతు నొక్కడం దారుణమన్నారు.పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ అరాచక పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన పేదలకు కాకుండా అధికార పార్టీ నాయకులకు కేటాయించే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య ఫలాలు పేదలతో సహా అందరికీ దక్కేలా చూడాలని కోరారు. సీపీఎం నేతల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ప్రజల గొంతు నొక్కలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, కుమ్మరి శంకర్,కొప్పు శ్రవణ్, ఆమన గంటి ఐలయ్య, దండు రవి,దండు నాగరాజు, గోపాల్,లింగస్వామి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## సంతోషిమాత రైస్ మిల్‌లో స్వాతంత్ర్య వేడుకలు

**పెన్ పహాడ్ , ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని మాచారం గ్రామపంచాయతీలో గల సంతోషిమాత రైస్ మిల్లు ప్రాంగణంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.మిల్లు ఆవరణను త్రివర్ణ శోభితంగా అలంకరించి పండుగ వాతావరణంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రైస్ మిల్ ప్రొప్రైటర్ వీరమల్లు సైదులు హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన జెండా వందనం సమర్పించి మాట్లాడారు. మహనీయుల త్యాగాల ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని,వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జెండా ఆవిష్కరణ అనంతరం వేడుకల్లో పాల్గొన్న స్థానికులకు, కార్మికులకు,చిన్నారులకు మిఠాయిలు (స్వీట్లు) పంపిణీ చేశారు.ఈ మహోన్నత కార్యక్రమంలో వీరమల్లు ఉపేందర్, రాజు,మిల్లు ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.





# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చింతలపాలెం, ఆగస్టు 15 (విజన్ ఆంధ్ర):**

చింతలపాలెం మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చింతలపాలెం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బుసిరెడ్డి రామకృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి మచ్య నాయక్, రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి శశాంక్, చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పరమేష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో ఐ. అండాలు, ఎంపీవో భూపాల్‌రెడ్డి, నాయకులు వేములూరి రంగాచారి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, మోర్తాల వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ జంగాల పుల్లయ్య, ఉస్తేల నారాయణరెడ్డి, మక్బుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మరింత చేరువగా కేవీకే సేవలు

**గద్వేపల్లి,ఆగస్టు 15,(ప్రజాజ్యోతి):**



రైతుల అవసరాలకు అనుగుణంగా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సేవలను మరింత విస్తరించి,ఆధునిక వ్యవసాయ సాంకేతికతను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. కేవీకే కార్యదర్శి డా.స్నేహలత, బోర్డు డైరెక్టర్ గంట లక్ష్మి శనివారం కలెక్టర్‌ను కలిసి కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు.నాణ్య మైన విత్తనాలు,మొక్కలు,జీవ ఎరువులు,వర్మీకంపోస్ట్,సేంద్రి య ఇన్‌పుట్స్‌తో పాటు సాంకేతి క సలహాలు అందిస్తున్నట్లు తెలిపారు.రైతులకు శిక్షణలు, క్షేత్ర ప్రదర్శనల ద్వారా ఆధునిక, సహజ,సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

**సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యం**

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేలా రైతుల్లో సేంద్రియ వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పించాల ని కలెక్టర్ సూచించారు.వర్మీ కంపోస్ట్,జీవ ఎరువులు, సేంద్రియ ఇన్‌పుట్స్‌ను రైతులకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.కొత్త సాంకేతికతను క్షేత్రస్థాయిలో అమలు చేసి పంటల ఉత్పాదక త,రైతుల ఆదాయం పెంపునకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్‌చార్జి డి. నరేష్,శాస్త్రవేత్తలు సిహెచ్. నరేష్,ఎ. కిరణ్,స్టెనోగ్రాఫర్ ఎం. సైదులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పెన్ పహాడ్, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ముఖ్య అధికారులు, ప్రజాప్రతినిధులు మువ్వన్నెల జాతీయ జెండాలను ఆవిష్కరించి, సలామీలు చేశారు.మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై బాలు నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఏ. జానయ్యలు అధికారికంగా జెండా ఆవిష్కరణలు చేశారు.అదేవిధంగా మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఏపీఎం అంజయ్య, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో బానోత్ అనిల్ కుమార్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ వెన్న సీతారామరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాజేష్, ఆయుర్వేద కార్యాలయంలో డాక్టర్ తన్నీరు రాంప్రసాద్, పశు వైద్యశాల కార్యాలయంలో డాక్టర్ కిరణ్ కుమార్ లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.విద్యాసంస్థలు, ఇతర కార్యాలయాల్లో.. బీసీ హాస్టల్ లో వార్డెన్ వెంకటేశ్వర్లు, పెన్పహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వగ్గు రవి, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ధనియాకుల వెంకటేశ్వర్లు, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి నకిరేకంటి రవి, కస్తూర్బా బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో ఎస్ఓ ఆసియా జబీన్, స్థానిక రైస్ మిల్ లో ప్రొప్రైటర్ విరమల్లు సైదులు జెండాలను ఎగురవేశారు. ఈ ఘనమైన వేడుకల కార్యక్రమంలో ఎంపీఓ బీస్ రాజేశ్వర్, ఏపీఓ రవి, సీనియర్ అసిస్టెంట్స్ రాధా రెడ్డి, ఆర్ ఐ రంజిత్ రెడ్డి, అజీజ్ ఉన్నిసా, ఏఎస్సై రాములు, పంచాయతి సెక్రటరీ నాగరాజుతో పాటు మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటెలిజెన్స్ హోంగార్డ్ గొబ్బి కిషోర్‌కు ఉత్తమ ప్రశంసా పత్రం

**- వరుసగా రెండోసారి కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం - హోంగార్డ్ కిషోర్‌ను అభినందించిన అధికారులు**

**పెన్ పహాడ్ , ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**

విధి నిర్వాహణలో అత్యంత ప్రతిభ, అంకితభావం కనబరిచిన సూర్యాపేట జిల్లా ఇంటెలిజెన్స్ విభాగం హోంగార్డ్ గొబ్బి కిషోర్ ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా కిషోర్ వరుసగా రెండో ఏడాది కూడా ఈ ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం విశేషం.ఇంటెలిజెన్స్ విభాగంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఒకే విభాగం నుండి వరుసగా రెండు సార్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంగార్డ్ గొబ్బి కిషోర్‌ను జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది, పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.



# డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం లో ఘనంగా

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలు

**పాలకవీడు, ఆగష్టు 15(ప్రజా జ్యోతి ):**




సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, భవానిపురం "డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం" లో "80వ స్వాతంత్ర్య దినోత్సవం" ను పురస్కరించుకొని సంస్థ కర్మాగారం నందు యాజమాన్యం వారి తరపున సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ ఎస్ .నాగ మల్లేశ్వర రావ్ , కంపెని సీనియర్ ఉద్యోగి అయిన ఎమ్ .శ్రీనివాస్, మెకానికల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా జెండా ఎగురవేసి, కంపెని కార్మికులు, స్టాఫ్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, సెక్యూరిటి సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసారు. ఈ సందర్భంగా చీఫ్ జనరల్ మేనజర్ ఎస్ .నాగ మల్లేశ్వర రావ్ మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితమే ఈనాటి మన దేశ అభివృద్ధి అని వివరిస్తూ, ప్రపంచం లో ఏ దేశానికయినా తన దేశ ప్రజల యొక్క విజ్ఞానత, ఆర్థిక స్థితి అభివృద్ధి చెంది వాటి ద్వారా బలమైన సమాజం ఏర్పడటమే ఎంతో ముఖ్యమని, స్వాతంత్ర్యం నాటి నుండి ఈనాటి వరకు జీవనోపాధి కోసం, అభివృద్ధి కోసం ఎన్నో సవాళ్లను మనం ఎదుర్కొని దేశాన్ని పునర్నిర్మించుకున్నామనీ, దేశ ప్రజల ఆర్థిక ప్రగతికి పరిశ్రమలు తమ వంతుగా ప్రధాన పాత్రను వహిస్తున్నాయని తెలియచేసారు. ఒకప్పుడు పేదరికంతో పని లేక, సమయానికి వైద్యం అందుబాటులో ఉండక, ప్రకృతి రీత్యా ఏర్పడ్డ కరువు రోజుల్లో దిక్కుతోచని స్థితిలో ఉన్న పల్లెలు ఈ రోజు చెప్పుకోదగ్గ మార్పును సాధించాయి, అట్టి మార్పుల్లో భాగంగా మొక్క ఎదగాలంటే వేరు బలంగా ఉండాలన్నట్లు, దేశ సౌభాగ్యం పల్లెల ప్రగతిలో ఉందని భావించి, ఆటంకాలను అధిగమించి కనీస అవసరాలు లేని మారుమూల ప్రాంతాలలో తమ మేదస్సుతో, క్రమశిక్షణతో ఫ్యాక్టరీలను నిర్మించి వాటి ద్వారా ఎంతో మందికి జీవనోపాది కల్పించిన దార్శనీకుల జీవన సాఫల్యం మాత్రమే. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న సమస్య ఉపాధి/ఉద్యోగం దొరకటం. యువత ఎప్పటికప్పుడు తమ విజ్ఞాన్ని పెంచుకుంటూ తల్లి తండ్రుల శ్రమ, తమ వంతు ప్రయత్నం తో పొందిన ఉద్యోగంను తమ అభివృద్ధికి చేయూతగా నిలుపుకోవాలంటే కేవలం చదువు, జ్ఞానం మాత్రమే కాదు వాటితో పాటు సరైన అవగాహనతో కూడిన నైపుణ్యం, క్రమ శిక్షణ కూడా ఎంతో అవసరంమని తెలియచేసారు. సంస్థ పాఠశాల లో కూడా జెండావందనంచేసి, స్ఫూర్తి దాయక ప్రసంగం లో భాగంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని నిర్లక్ష్యతతో బడిలో, ఇంట్లో టైమ్ వేస్ట్ చేయకూడదని, మన పెద్దవాళ్ళకు పనుల్లో సహకరిస్తూ వారి నమ్మకానికి గౌరవం, విలువ పెంచాలని తెలియచేసారు. చదువు విలువ, పని విలువను తెలుసుకున్నప్పుడే మన విలువ పెరుగుతుందని సంస్థ సి.జి.యట. నాగమల్లేశ్వర రావ్ తెలియచేసారు. ఇట్టి స్వాతంత్ర్య దినోత్సవ సంధర్భంగా డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం వారి తరపున కార్మికులకు, విద్యార్థులటదరికి స్వీట్లు పంచారు.